RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 197 శనివారం, జూలై 25, 2026, పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### భవిష్యత్తులో పిల్లలే ఆస్తి వారు ప్రయోజకులైతే

## ఊహించని ఫలితాలు



**అమరావతి:** మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాలతో రాష్ట్ర ంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు వచ్చి తీరతా యన్న విశ్వాసం బలపడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటి ంచారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహించిన మెగా పేరెం ట్స్-టీచర్స్ మీటింగ్‌లో మంత్రి లోకేశ్?తో కలిసి ఆయన పాల్గొన్నారు. మెగా ొవీ ఒక అద్భుతమైన కార్యక్రమమన్న ఆయన తానూ ఓ విద్యార్థిలా, టీచర్‌లా, మెంటార్‌లా మారే అవకా శం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. భవి ష్యత్తులో పిల్లలే ఆస్తి - వారు ప్రయోజకులైతే ఊహించని ఫలితాలు: సీఎం చంద్రబాబు పిల్లల పెంపకం సహా ఇంటి పనుల్లో తల్లిద ంద్రులు ఇద్దరూ సమాన పాత్ర పోషించాలని సీఎం పిలుపునిచ్చారు. మీటింగ్‌కు తండ్రులు ఎక్కువ మంది రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి ొవీ సభకు తండ్రులు రాకపోతే జరిమానా విధిస్తామని సరదా వ్యాఖ్యలు చేయడంతో సభలో నవ్వులు విరిశాయి. తల్లికి వందనం నిధులు పడ్డాయా అని సీఎం అడగ్గానే పడ్డాయంటూ పిల్లలు, తల్లిదండ్రులు చెప్పిన సమాధానంతో సభా ప్రాంగణం మార్మోగింది.సంతతి భారం కాదు, సంపద అనేలా తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి ఉన్నత విద్య అభ్యసించేవరకూ ప్రభుత్వమే అండగా నిలిచేలా వివిధ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి. పిల్లలు పుడితే భారం కాదు, ఆదాయంగా మార్చేశాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం డబ్బులు జమ చేస్తున్నామన్నారు. 67 లక్షల మంది పిల్లలకు రూ.10,120 కోట్లు జమ చేసినట్టు వివరించారు.

### హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లను నివాస

## ప్రాంతాల్లోనే నిర్మించాలి

- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఓఆర్ఆర్ లోపల నిరుయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలి
- పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం



**హైదరాబాద్ :** క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలోని నివాస ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని చెప్పారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల స్థలాలను తీసుకుని ఆ శాఖలకు వేరే చోట భూ కేటాయింపులు చేయాలన్నారు. హైదరాబాద్? పరిధిలో ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.దూరంగా నిర్మిస్తే నిరుపయోగమే! : ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో వివిధ శాఖలకు సంబంధించిన స్థలాలు గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జనావాసాలకు దూరంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా, జనావాసాల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారని తెలిపారు.తొలి విడతలో 7680 ఫ్లాట్ల నిర్మాణం : క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఇప్పటికే లాంఛనంగా ప్రారంభించారు. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ప్రభుత్వం తొలి విడతలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనుంది.ఖాళీ స్థలాలను వేగంగా గుర్తించండి : మిగతా నియోజకవర్గాల్లోనూ ఖాళీ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో హైదరాబాద్ జిల్లా ఇన్?ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, సీఎం ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, వి.శేషాద్రి, హెచ్?ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు నాడైనా కేటీఆర్

## నిజాలు మాట్లాడాలి



**హైదరాబాద్, జులై 24:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ శుభా కాంక్షలు తెలిపారు. పుట్టినరోజు నాడైనా కేటీఆ ర్ నిజాలు మాట్లాడాలని సూచించారు. (శు క్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. నల్ల చొక ్కాలు వేసుకున్నంత మాత్రాన ప్రజలు నమ్మరన ్నారు. కపట ప్రేమలు, నల్లచొక్కా డ్రామాలు నడవవని చెప్పుకొచ్చారు. 'రేవంత్ ఢిల్లీకి వెళ్తే ఏంటి? వెళ్లకపోతే ఏంటి?.. కొడంగల్‌లో నిరసన చేశారు' అని అన్నారు. విద్యార్థుల ఉద్యమంపై కేసీఆర్ ఇప్పటిదాకా ఒక్క స్టేట్మెంట్ ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ ఎత్తేసిన ధర్నా చౌక్‌లో కేటీఆర్ ధర్నా చేశారని.. ధర్నా చేసే హక్కు ఆయనకు ఎక్కడిదని ప్రశ్నించారు.కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాక ధర్నా చేస్తే బాగుంటుందని మహేష్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ అకౌంట్ నుంచి రూ.2 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 27 మంది విద్యార్థుల మరణానికి కారణం గ్లోబరీనా సంస్థ అని ఆరోపించారు. 2011లో జరిగిన గ్లోబరీనా అంశంలో నివేదిక ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. 'గ్లోబరీనాపై విచారణకు కేటీఆర్ ఫిర్యాదు చేయాలి. మాకు మేముగా విచారణ చేస్తే కక్ష సాధింపు అంటారు' అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీక్‌లు అందరికీ తెలుసని అన్నారు. ఇసుక వ్యాపారంతో ఎంతోమంది చావులకు కారణం కేటీఆర్ అని

### విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు

## కేంద్రం నో.



**న్యూ ఢిల్లీ** నీట్-యూజీ పేపర్ లీకేజీ వివాదంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నప్పటికీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రాజీనామా చేసి తప్పుకోవడం చాలా తేలికైన విషయమని, అది బాధ్యతల నుంచి పారిపోవడమే అవుతుందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు వెల్లడించాయి.ఈ పరిణామం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నెల రోజులుగా ఆందోళన చేస్తున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' పెద్ద ఎదురుదెబ్బగా మారింది. 1. "బాధ్యతల నుంచి పారిపోం": ప్రభుత్వం స్పష్టతప్రభుత్వ వర్గాల ప్రకారం.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే ప్రశ్నే లేదు. "రాజీనామా చేసి బాధ్యతల నుంచి పారిపోవడం అందరికంటే తేలికైన పని. ప్రజలు మాకు పాలనా బాధ్యతలు అప్పగించారు, విద్యావ్యవస్థను బాగుచేసే బాధ్యతను మేమే నెరవేరుస్తాం" అని వారు స్పష్టం చేశారు. కేంద్రంతో సీజేపీ కీలక చర్చలుమరొకవైపు, విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌పై ఏమాత్రం వెనక్కి తగ్గేది లేదని సీజేపీ స్పష్టం చేసింది. శుక్రవారం ఢిల్లీలోని విఠల్‌భాయ్ పటేల్ హౌస్‌లో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ లతో సీజేపీ ప్రతినిధులు రెండు గంటల పాటు చర్చలు జరిపారు.

### తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్

## 892 గ్రామాలకు అలర్ట్



**హైదరాబాద్ :** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షాభావం ఎక్కువగా ఉండే 892 గ్రామాలను అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ గ్రామాల్లో వర్షాభావం, భూగర్భ జలాల క్షీణత, సాగునీటి కొరత, పంటల నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమీక్షలో.. గ్రామాల వారీగా ప్రత్యేక అధికారులు నియమించి రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులపై నిరంతర అవగాహన కల్పించాలని నిర్ణయించారు. 23 జిల్లాల్లో వర్షాభావం.. 39 మండలాల్లో తీవ్ర పరిస్థితి రాష్ట్రంలోని 23 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. మొత్తం 621 మండలాల్లో 360 మండలాలు వర్షాభావ పరిస్థితుల్లో ఉండగా.. 39 మండలాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 24 శాతం వర్షపాతం లోటు నమోదైంది. మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, యాదాద్రి భువనగిరి, జనగామ, కరీంనగర్ జిల్లాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని అధికారులు వెల్లడించారు.

### కేంద్ర మంత్రి రాజీనామా చేయాలి

## విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి

**హైదరాబాద్:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడులు అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. యువత జవాబుదారీతనం కోరుతోందని.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై



కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.

## 3 ఏళ్లలో 18,500 కి.మీల నడక

- 23ఏళ్ల కుర్రాడి అఖిల భారత పాదయాత్ర



**ఉత్తరాఖండ్:** దేశ సంస్కృతి, ఆధ్యాత్మిక వార సత్వం, ప్రకృతి సౌందర్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనే లక్ష్య ంతో 23 ఏళ్ల కుర్రాడు అఖిల భారత పాద యాత్ర చేపట్టాడు. 806 రోజుల వ్యవధిలో ఏకంగా 18,554 కిలో మీటర్ల మేర నడిచి రికార్డు సృష్టించాడు. కాలినడకనే చార్‌ధామ్, 12 జ్యోతిర్లింగాల సందర్శన, హరిద్వార్, మహాకాలేశ్వర్, కావడి యాత్ర వంటి ఎన్నో కఠినమైన ఆధ్యా త్మిక యాత్రలను విజయ వంతంగా పూర్తి చేశాడు. అందుకే ఈ స్టోరీలో ఉత్తరా ఖండ్‌లోని పిథోర్‌గఢ్‌కు చెందిన యువ యాత్రికుడు చందు కార్కీ గురించి తెలుసుకుందాం పదండి.

### నీట్ పేపర్ లీక్‌పై ఫాస్ట్ ట్రాక్

## కోర్టులు ఏర్పాటు

**హైదరాబాద్, జులై 24:** నీట్ పేపర్ లీక్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల భవి ష్యత్తు, తల్లిదండ్రుల భావోద్వేగాలతో ము డిపడిన అంశమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. అందుకే ఈ విషయంలో అందరికంటే ప్రధాని మోదీ ఎక్కువగా బాధపడుతున్నారని చెప్పారు. శు క్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేపర్ లీక్ చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సీబీఐ ఇప్పటికే 11 మంది ఫ్యాకల్టీతో సహా 17 మందిని అరెస్ట్ చేశారని వివరించారు.విద్యార్థుల ఆందోళనను తాము అర్థం చేసుకున్నామని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధరేంద్ర ప్రదాన్ క్షమాపణలు చెప్పారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా 40 రోజుల్లోనే నీట్ పరీక్షలు మళ్లీ నిర్వహించి.. వాటి ఫలితాలు కూడా ప్రకటించారని



వివరించారు.అయితే మొన్నటి ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో మతతత్వ, కమ్యూనిస్ట్ శక్తులు అరాచకం సృష్టించాయని విమర్శించారు. అలాగే పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్ర కూడా చేశారని మండిపడ్డారు. అందులో భాగంగానే దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఆరోపించారు. పోలీసులు, జర్నలిస్టులపై దాడులతో పాటు అసభ్యంగా ప్రవర్తించారని వివరించారు. పోలీసుల తలలు పగిలినా ఎక్కడా ఫైరింగ్ చేయలేదని గుర్తు చేశారు.

# పరిగి లో పదవులన్నీ ఒకే వర్గానికేనా?

- ఆలయ చైర్మన్ నుండి ఆత్మ కమిటీల వరకు ఏకపక్షమే..
- నాయకత్వం వహించే అర్హత బీసీలకు లేదా..
- చేవెళ్ల డిక్లరేషన్' హామీలు పరిగిలో వర్తించవా..
- పరిగి ఎమ్మెల్యే వైఖరిని ఎండగట్టిన..
- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ముకుంద నాగేశ్వర్



**పరిగి, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నామినేటెడ్ పదవుల కేటాయింపులో తీవ్ర ఏకపక్ష వైఖరి అవలంబిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రచారం చేసుకున్న 'చేవెళ్ల డిక్లరేషన్'ను స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యేనే తుంగలో తొక్కుతున్నారని, బీసీల ఆత్మగౌరవాన్ని మట్టిలో కలిపేలా ఆయన ప్రవర్తిస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ముకుంద నాగేశ్వర్ విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల ముందు చేవెళ్ల డిక్లరేషన్ సభలో బీసీలకు అన్ని విధాలా సముచిత న్యాయం చేస్తామని, రాజకీయంగా, ఆర్థికంగా ప్రాధాన్యత ఇస్తామని దొంగ హామీలు ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీలను గాలికి వదిలేశారు. నియోజకవర్గంలోని ప్రతి నామినేటెడ్ పదవిని తన సొంత వర్గానికైతేనే కట్టబెడతానన్నట్టుగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు. నామినేటెడ్ పదవులన్నీ రెడ్డి వర్గానికే ఇస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను ఘోరంగా మోసం చేస్తున్నారని ముకుంద నాగేశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- ఆలయ చైర్మన్ నుండి ఆత్మ కమిటీల వరకు అన్నీ ఏకపక్షమే**

ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇటీవల చేపట్టిన నియామకాలను ఉదాహర ణలతో సహా ఎండగట్టిన ముకుంద నాగేశ్వర్, ఆయన వివక్షాపూరిత నిర్ణయాలను బహిర్గతం చేశారు. ఇటీవల నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో నియమించిన ఆత్మ కమిటీలలో దాదాపు అన్ని మండలాల లోనూ రెడ్డిలకే అత్యధిక ప్రాధాన్యతనిచ్చారని, కష్టపడి పనిచేసిన బీసీ నాయకులను పూర్తిగా పక్కన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎంతో పవిత్రమైన శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పదవిని కూడా బీసీలకు ఇవ్వకుండా రెడ్డి సామాజిక వర్గానికి కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. పవిత్రమైన ఆధ్యాత్మిక క్షేత్రాల కమిటీల్లోనూ కుల వివక్ష చూపడం ఎమ్మెల్యే దిగజారుడుతనానికి నిదర్శనమని ముకుంద నాగేశ్వర్ మండి పడ్డారు.

**- పరిగి బీసీ సమాజం తరఫున సూటి ప్రశ్న**

పరిగి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు అనుభవించడానికి బీసీ సామాజిక వర్గాల్లో నాయకులు లేరా.. అసలు పదవుల్లో ఉండటానికి బీసీలకు నైతిక హక్కు లేదా? నాయకత్వం వహించే అర్హత బీసీలకు లేదా.. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి మాత్రమే బీసీలు పనికివస్తారా? పదవులు అనుభవించడానికి మాత్రం మీ వర్గం మాత్రమే కావాలా.. అని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని ప్రశ్నించిన ముకుంద నాగేశ్వర్,

**- బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదు..**

ఎమ్మెల్యే తక్షణమే తన నిర్ణయాలను పునఃసమీక్షించుకోవాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. నియోజకవర్గ జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న బీసీలను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యేకు రాబోయే రోజుల్లో బీసీ సమాజం సరైన రీతిలో బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన సముచిత వాటా కల్పించకపోతే నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంఘాలను సమాయాత్తం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ముకుంద నాగేశ్వర్ స్పష్టం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకే మొదటి ప్రాధాన్యత



- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన అర్ధ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** విద్యార్థుల భవిష్యత్తు, వారి ఉన్నతే మా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని వికారాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనంతగిరిపల్లిలో విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. చదువే విద్యార్థులకు అసలైన ఆస్తి. ఏ ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనేదే మా సంకల్పం. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి మా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటామని మునిసిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, తెలిపారు. విద్యతోనే సమాజ వికాసం సాధ్యవంవుతుందని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాకేష్, మాజీ కౌన్సిలర్ మురళి, టీపీసీసీ రాష్ట్ర ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ అనంతయ్య, పట్టణ వైస్ ప్రెసిడెంట్ రెడ్యా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, శ్రీకాంత్, బాలరాజు, గంగారం శ్రీకాంత్, నందు సోషల్ మీడియా సాయి, హరి తదితరులు. పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తోటి మిత్రుడికి అండగా ఛాయాచిత్ర ఫోటోగ్రఫీ యూనియన్

**కుల్కచర్ల, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** కష్టాల్లో ఉన్న తోటి మిత్రుడిని ఆదుకోవడంలో ఛాయాచిత్ర ఫోటోగ్రఫీ యూనియన్ సభ్యులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలం, ఇప్పాయపల్లి గ్రామానికి చెందిన కమ్మరి అంజయ్య, అకాల మరణం చెందారనే వార్త తెలిసిన వెంటనే యూనియన్ సభ్యులు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. అంజయ్య, పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించిన తోటి ఫోటోగ్రాఫర్ మిత్రులు, వారి కుటుంబానికి తమ వంతు అండగా నిలబడాలని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలోనే యూనియన్ సభ్యులందరూ కలిసి తమకు తోచినంత ఆర్థిక సాయాన్ని సమకూర్చారు. సేకరించిన 17,900/- (పదిహేడేళ్ల తొమ్మిది వందల రూపాయల) ఆర్థిక సహాయాన్ని మృతుని కుమారుడు, తోటి ఫోటోగ్రాఫర్ మిత్రుడు దినేష్ చారికి నేరుగా అందజేసి, ఆ



కుటుంబానికి కొండంత అభయాన్ని ఇచ్చాం. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మన యూనియన్‌లోని ఏ ఒక్క మిత్రునికి కష్టం వచ్చినా మనందరం కలిసికట్టుగా నిలబడతాం. ఈ కష్టసమయంలో దినేష్ చారి కుటుంబానికి ధైర్యం చెప్తూ, మా వంతు చిన్న సహాయం అందించాం" అని తెలిపారు. ఆపద సమయ ంలో ముందుకు వచ్చి ఉదారంగా ఆర్థిక సహాయం అందించిన తోటి ఛాయాచిత్ర ఫోటోగ్రఫీ మిత్రులందరికీ ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటమే మా లక్ష్యం..

- కార్యవర్గ సమావేశంలో బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఇక సమరమే. ప్రజల తరఫున క్షేత్రస్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తాం" అని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ?శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో భాజపా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్‌గోపాల్ గౌడ్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. రాబోయే రాజకీయ కార్యాచరణ, పార్టీ బలోపేతమే అజెండాగా సాగిన ఈ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ..పార్టీని గ్రామ స్థాయిలో మరింత విస్తరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. ప్రతి గ్రామంలో బూత్



కమిటీలను బలోపేతం చేసి, బూత్ స్థాయి నుంచి పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి పేదవాని ఇంట వెలుగులు నింపుతున్నాయి. ఆ పథకాల ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా కార్యకర్తలు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. సమస్యలను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తాం. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ఉద్యమిస్తాం. వచ్చే రోజుల్లో భాజపా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్‌గోపాల్ గౌడ్, కొందుర్గ్ మండల అధ్యక్షుడు ?లక్ష్మీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ?బలవంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ?బోయ అశోక్, ఉప సర్పంచ్ ?దామోదర్ రెడ్డి, వార్డ్ సభ్యులు ?మరాఠీ సురేష్, షాద్‌నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా గిరిజన సంక్షేమాధికారి..

- తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- వికారాబాద్ జిల్లా గిరిజన సంక్షేమాధికారి

**కులకచర్ల, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, వికారాబాద్ జిల్లా కులకచర్ల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను, అలాగే బండవెల్లికిచెర్ల గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా గిరిజన సంక్షేమాధికారి కె. జనార్దన్, శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల బోధన, తరగతుల నిర్వహణ, విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం వికారాబాద్ జిల్లా నూతన గిరిజన సంక్షేమాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా





జనార్దన్, ని ఉపా ధ్యాయ బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సుందర్ రాజ్ తో పాటు ఉపాధ్యాయులు రాజేందర్ రాథోడ్, సతీష్, గోపాల్, రమేష్, రాముడు, నర్సింలు, వంశీకృష్ణ, శ్రీకాంత్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో మిన్నంటిన బీజేవైఎం ఆందోళన

- రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం
- మారుతి కిరణ్ బూనేటి సహా పలువురి అరెస్ట్

**వికారాబాద్, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారిక నివాసం వద్ద కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన చర్యలను ఖండిస్తూ, అలాగే శాంతియుత నిరసన తెలిపిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అరెస్టును నిరసిస్తూ వికారాబాద్‌లోని బీజేఆర్ చౌరస్తా వద్ద బీజేపీ, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) వికారాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మారుతి కిరణ్ బూనేటి పాల్గొని కాంగ్రెస్ నాయకత్వం, రాహుల్ గాంధీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలో భాగంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడానికి ప్రయత్నించగా, వాతావరణం ఉద్రిక్తంగా మారింది. దీంతో స్పందించిన పోలీసులు మారుతి కిరణ్ బూనేటితో పాటు స్థానిక నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన చర్యలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను



అణచివేయాలని చూడడం కాంగ్రెస్ దిగజారుడు తనానికి నిదర్శనం. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసుల అరెస్టులకు, అక్రమ కేసులకు బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు ఎవరూ భయపడేది లేదు. ప్రజా వ్యతిరేక విధానాలపై మా పోరాటం తుదివరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు చిట్యాల సాయిచరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు వడ్ల నందు, పందు గౌడ్, శ్రీధర్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షు రాలు యాష్ కి శిరీష, వికారాబాద్ టౌన్ కౌన్సిలర్స్ అనిల్ యాదవ్, శ్యామ్ రెడ్డి, సురేందర్ బాబు, వికారాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా కోకన్వీనర్ ఆంజనేయులు, పెండ్లిమడుగు సర్పంచ్ బుచ్చ య్య, శివరాజ్ గౌడ్, వార్డ్ నెంబర్ పురుషోత్తం, బీజేపీ నాయ కులు, బీజేవైఎం నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్య క్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో పొలిటికల్ డిష్యుం.. డిష్యుం...

- అగ్గి రాజేసిన దిష్టిబొమ్మ...
- సవాల్ కు.. ప్రతిసవాల్..

**వికారాబాద్, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** అది వికారాబాద్‌కే గుండెకాయ లాంటి ఎన్టీఆర్ చౌరస్తా.. సాధారణంగా రద్దీగా ఉండే ఆ కూడలి, శుక్రవారం మాత్రం ఒక్కసారిగా 'హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ సీన్'కి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య రాజేసిన పొలిటికల్ మంటలు.. చౌరస్తాను అక్షరాలా సమర రంగంగా మార్చేశాయి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యత్నించగా, వారిని బీజేపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర ఘర్షణ వాతావరణం ఏర్పడింది. "రా చూసుకుందాం.. అంటే చూసుకుందాం" అంటూ ఇరు పార్టీల నాయకులు బూతు పురాణంతో చెలరేగిపోవడంతో ఎన్టీఆర్ చౌరస్తా యుద్ధ రంగాన్ని తలపించింది. ?ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




హుటాహుటిన ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను గమనించిన ఎస్పీ, స్వయంగా రంగంలోకి దిగి పోలీస్ బలగాలను అప్రమత్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, రోడ్డుపై గొడవకు దిగిన కాంగ్రెస్, బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు వెంటనే అరెస్టు చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ.. పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షిం చేది లేదని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నిరసనలు తెలుపుకోవాలని హెచ్చరించారు.

# నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి..
- విద్యార్థి సంఘాల డిమాండ్

**షాద్ నగర్, జూలై 25 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పూర్తిగా విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యుడు ఆకాష్ నాయక్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ నాయకుడు బిలాల్, మరియు బీసీ జనసేన విద్యార్థి విభాగం నాయకుడు అఖిల్ ఉమ్మడిగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థుల రాత్రింబవళ్ల కష్టాన్ని, వారి భవిష్యత్తును నీట్ పేపర్ లీకేజీ ద్వారా తుంగలో తొక్కారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్



చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు యాజమాన్యాలు స్వచ్ఛందంగా మూసివేసి విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలిపాయి. బంద్ విజయవంతం కావడం విద్యార్థుల న్యాయమైన పోరాటానికి ప్రజల నుంచి లభించిన అపారమైన మద్దతుకు నిదర్శనమన్నారు. పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో అత్యున్నత స్థాయి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను కాపాడే వరకు మా పోరాటం ఆగదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చిన బంద్‌కు సహకరించి, విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థి సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, శివ, రాంచరణ్, రోహిత్, సృజన్, వంశీ, రహన్, ప్రవీణ్, వికాస్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నూతన్, హర్షిత్, గణేష్, పవన్, సాయి చవాన్ తదితర విద్యార్థి నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి సాగు తగ్గించండి ఆరుతడి పంటలను ఎంచుకోండి..

**- తక్కువ నీటితో ఆరుతడి పంటలే సాగు చేయండి..**
**- నీటి ఎద్దడిపై రైతులకు వ్యవసాయ అధికారుల అవగాహన**



**పరిగి, జూలై 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వర్షాభావ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొందాం ప్రత్యామ్నాయ పంటలే రైతులకు శ్రీరామరక్షణ అని ప్రత్యామ్నాయ వంటలపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు, పరిగి మండల ఎంపీడీవో కార్యాలయంలో రైతులకు వాతావరణ మార్పులు తేమ ఒత్తిడిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా అధికారులు రైతులతో నేరుగా మాట్లాడుతూ.. పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన వేడిగాలుల ప్రభావం వల్ల మన ప్రాంతంలో వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల పంటలు నీటి ఎద్దడికి గురై ఎండిపోయే ప్రమాదం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మీరంతా ధైర్యంతో పాటు శాస్త్రీయ పద్ధతులను పాటించి పంటలను కాపాడుకోవాల న్నారు. పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలు వర్షాభావం వల్ల వాడిపో కుండా ఉండటానికి ఈ క్రింది ద్రావణాలను పిచికారీ చేయలన్నారు. లీటరు నీటికి 20 గ్రాముల యూరియాను కలిపి పంటలపై పిచికారీ చేయాలి. ఇది మొక్కలకు సత్తువనిచ్చి, నీటి లేమిని తట్టుకునే శక్తిని పెంచుతుంది.

లీటరు నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ పొడిని కలిపి పిచికారీ చేయాలి. ఇది మొక్కలో నీటి చలనాన్ని నియంత్రించి, ఆకులు ఎండిపోకుండా చూస్తుంది. లీటరు నీటికి 5 నుండి 10 గ్రాముల నత్రజని, భాస్వరం, పొటాషియం కలిసిన మిశ్రమ ఎరువును పిచికారీ చేయడం వల్ల మొక్కలకు తక్షణమే బలం అందుతుంది. ఈ పిచికారీలను కేవలం ఉదయం లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే చేపట్టాలి. అప్పుడే మందులు ఆకులపై ఎక్కువ సమయం ఉండి మొక్కలకు గరిష్ట ప్రయోజనం చేకూరుతుందని అధికారులు తెలిపారు. ?వర్షాభావం వల్ల భూగర్భ జలాలు, చెరువుల్లో నీటి మట్టాలు వేగంగా తగ్గుతాయి. కాబట్టి ఎక్కువగా నీరు అవసరమయ్యే వరి సాగుపై భారీగా పెట్టుబడులు పెట్టి నష్టపోకండి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి విస్తీర్ణాన్ని వీలైనంత వరకు తగ్గించండి. వరికి బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలైన కంది, మొక్కజొన్న, జొన్నలు లేదా సజ్జలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయండి. ఇవి వాతావరణ మార్పులను తట్టుకుని మంచి దిగుబడిని ఇస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (పరిగి) శాస్త్రవేత్త రాజేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, విద్యుత్ శాఖ సహాయ ఇంజనీరు, ఉద్యాన శాఖ అధికారి మండల సర్పంచులు, ప్రజాప్రతి నిధులు, రైతులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న మైనర్ నేరస్థుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 24**
దొంగతనాలకు పాల్పడుతున్న మైనర్ నేరస్థుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఈ సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం....... లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే అధికారుల క్వార్టర్లలో చోరీలకు పాల్పడిన ఒక మైనర్ (చట్టంతో ఘర్షణ పడుతున్న బాలుడు - జజూ) కు గౌరవ ఎ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం 2 సంవత్సరాల శిక్ష విధించింది. 16 సంవత్సరాల వయస్సు గల ఒక మైనర్ బాలుడు అలవాటుపడిన నేరస్థుడు గతంలో కూడా దాదాపు 8 నేరాలలో భాగస్వామిగా ఉన్నాడు. ఇటీవల లాలాగూడ పరిధిలోని రైల్వే అధికారుల బంగళాల్లోకి ప్రవేశించి నగదు , ఇతర విలువైన వస్తువులను దొంగిలించాడు. ఈ ఘటనలపై లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. సిసిటివి కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సదరు బాలుడిని గుర్తించి, అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. శుక్రవారం నాంపల్లిలోని ఎ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వి. సౌమ్య విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించారు. బాలుడిపై మోపబడిన నేరాలు రుజువు కావడంతో, అతడిని గాజులరామారంలోని ప్రభుత్వ బాలుర ప్రత్యేక గృహానికి 2 సంవత్సరాల కాలపరిమితికి పంపాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన దర్యాప్తు అధికారులు జి. అమర్ సింగ్ (ఎస్.ఐ) పి. ఛత్రపతి విలియమ్స్/విజయ్ (ఎస్.ఐ), ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీలత, అలాగే కోర్టు విధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టిన చిలకలగూడ డివిజన్ సీడిఒ పిసి 9891 సి. ప్రవీణ్ కుమార్ సేవలను అధికారులు అభినందించారు.

# ప్రజాస్వామ్యంలో విద్యార్థులపై దాడులు అమానుషం..

**- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ప్రశాంతం**
**- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్**







**వికారాబాద్ / పరిగి, జూలై 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, వివాదాస్పద నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు యాజమాన్యాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. ?ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్య దేశంలో తమ హక్కుల కోసం, న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పోలీసులు రక్తం వచ్చేలా దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, వరుస పేపర్ లీకేజీలతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, ను తక్షణమే రద్దు చేయాలని అక్బర్ డిమాండ్ చేశారు. పరిగి ఎస్ఎఫ్ఐ నాయకుడు చాకలి అనిల్ మాట్లాడుతూ..దేశంలో అనేకమంది విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు చేసుకోవడానికి, వారి కన్నీళ్లకు ప్రధాన కారకుడు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. అటువంటి వ్యక్తిపై ప్రధాని నరేంద్ర మోదీకి ఎందుకింత ప్రేమ? దేశ విద్యార్థుల భవిష్యత్తు కంటే మంత్రుల పదవులే ముఖ్యమా? విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించిన ధర్మేంద్ర ప్ర?న్‌ను కేంద్ర మంత్రివర్గం నుండి తక్షణమే భర్తరఫ్ చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, పరిగి డివిజన్ కమిటీ సభ్యులు కలీం, సుమీర్, భాను, అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు అనిల్, రాకేష్, దీపక్, ఆదిత్య, సిరియాస్, రెహాన్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్‌లో ఎం.టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ కోర్సును పునరుద్ధరించాలి

**- రీసెర్చ్ స్కాలర్ విద్యార్థులు.**


shortage is a temporary issue and should not result in the permanent discontinuation of such an important academic programme. The University may consider engaging qualified contract or guest faculty until regular faculty recruitment is completed.

We also request the University to maintain uniformity in academic decisions, as similar postgraduate programmes have reportedly been permitted in other campuses despite faculty vacancies. Therefore, we request that the same consideration be extended to the M.Tech (Transportation Engineering) programme at UCESTH.

24/7/26
DISPATCH
JNTUH, Kukatpally
Hyderabad-500085

**కూకట్ పల్లి, జూలై 24**
జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ లో 2026-27 సంవత్సర ఎ.టెక్ అడ్మిషన్ కి గాను పీజీ ఈసెట్ మొదటి దశ అడ్మిషన్ కౌన్సిలింగ్ లో ఎ. టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ బ్రాంచ్ తీసివేయడం జరిగింది. శుక్రవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో . జయలక్ష్మి ని , రెక్టర్ ప్రో. దామోదరం ని కలిసి రెండవ దశలో కౌన్సిలింగ్ లో ట్రాన్స్పోర్టేషన్ ఇంజనీరింగ్ బ్రాంచ్ పెట్టే విధంగా చొరవ చూపాలి అని లేఖను అందజేశారు. జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ లకావత్ భాను ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశం స్మార్ట్ రవాణా వ్యవస్థలు, స్మార్ట్ సిటీలు, ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, మెట్రో రైళ్లు, హై-స్పీడ్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, డిజిటల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీర్ల అవసరం గణనీయంగా పెరుగుతోందన్నారు. ఇలాంటి సమయంలో జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎం.టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ కోర్సును ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి నిలిపివేయడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ ఫ్యాకల్టీ కొరత అనే కారణంగా చూపుతు తీసివేయడం సరియైన నిర్ణయమన్నారు. ఒకే రెగ్యులర్ ప్రిన్సిపాల్‌తో కొత్త యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో పలు డిపార్ట్మెంట్ లు కొనసాగుతుండటం, లిజేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సుల్తాన్‌పూర్ లో రెగ్యులర్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ లేకపోయినా ఎం.టెక్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ మూడు సంవత్సరాలుగా అనుమతులు ఇవ్వడం వంటి అంశాలు ఈ నిర్ణయంపై సందేహాలకు తావిస్తున్నాయని, విద్యార్థుల సంఖ్యను అవసరమైతే తాత్కాలికంగా తగ్గించడం, లేదా రెగ్యులర్ అధ్యాపకుల నియామకం పూర్తయ్యే వరకు కాంట్రాక్ట్/గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా కోర్సును కొనసాగించడం వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి. కోర్సునే పూర్తిగా నిలిపివేయడం శాశ్వత పరిష్కారం కాదు,జేఎన్‌టీయూహెచ్ యాజమాన్యం, సంబంధిత ఉన్నత విద్యా అధికారులు పునఃసమీక్షించి, ఎం.టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ కోర్సును తక్షణమే పునరుద్ధరించి, కనీసం రెండో దశ కౌన్సెలింగ్‌లో ప్రవేశాలకు అవకాశం కల్పించాలని కోరుకుంటున్నాము. లేనియడల గవర్నర్ , రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం అని కోరారు. ఈ కార్యక్రమంలో తేజవత్ రాహుల్, అరవింద్,జగదీష్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, దళితులపై వేధింపులు ఆపాలి...



**- పోలీస్ స్టేషనా? అన్యాయాల నిలయమా?..**
**- ఎస్ఐ వైఖరిపై దోమ అంబేద్కర్ ఎదుట ప్రజా సంఘాల నిరసన**

**దోమ, జూలై 25 ( తెలంగాణ డైలి న్యూస్ ) :**
చన్‌గోముల్ ఎస్ఐ వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు వ్యవసాయ కార్మిక సంఘం, డీబీఎస్‌యూ వివిధ ప్రజా సంఘాల నాయకులు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు పేద రైతులపై వరుసగా వేధింపులకు గురిచేస్తున్న ఎస్సైపై తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిలో భాగంగానే శుక్రవారం దోమ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం, డీబీఎస్‌యూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎం. సత్యయ్య, మండల కార్యదర్శి సీఎహెచ్. సత్యయ్య, నాయకుడు మైపల్ రెడ్డి, లు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పుడు సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ అని గొప్పలు చెప్పింది. కానీ నేడు దళితులు, గిరిజనులు, మైనార్టీలు, రైతులపై నిత్యం అన్యాయాలు జరుగుతుంటే మౌనంగా ముసుగు తన్నుకుని కూర్చుంది. సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన పట్టా భూమిని ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు చేస్తే... భూమిని కాపాడాల్సిన పోలీసులే బాధితుడిపై తిరిగి కేసులు పెట్టడం ఏ రకమైన న్యాయం? చన్‌గోముల్ గ్రామానికి చెందిన రాజు విషయంలోనూ అసలు నిందితులను వదిలేసి బాధితుడిపైనే కేసు నమోదు చేశారు. ఒక సాధారణ ఎస్సైపై ఇన్ని ఆరోపణలు వస్తున్నా జిల్లా పోలీసు యంత్రాంగం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. డీబీఎస్‌యూ మండల నాయకుడు ఎం. నర్సిములు మాట్లాడుతూ.. అంగడి చిట్టంపల్లికి చెందిన గిరిజన రైతు అంగోతు గణేష్‌ను స్టేషన్‌కు పిలిపించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కండ్లపల్లికి చెందిన అయూబ్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదులో ప్రధాన నిందితుల పేర్లను తొలగించి కేసు నమోదు చేశారు. ?ఇవన్నీ చూస్తుంటే ఒక ఎస్సై వెనుక ఎంతటి రాజకీయ అండ ఉందో అర్థమ వుతోంది. గతంలో కూడా ఈ ఎస్సైపై జాతీయ మానవ హక్కుల కమిషన్, కి ఫిర్యాదులు వెళ్లాయి. అప్పటి విచారణ నివేదికను ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదు? చన్‌గోముల్ ఎస్సై భరత్ రెడ్డిని కాపాడుతున్న ఆ రాజకీయ శక్తులు ఎవరో ప్రభుత్వం స్పష్టం చేయాలి. వారు డిమాండ్ చేశారు. ఎస్పీ, డీఐజీ తక్షణమే జోక్యం చేసుకోక పోతే చన్‌గోముల్ పోలీస్ స్టేషన్ ముట్టడితో పాటు, కలెక్టరేట్ ధర్నా, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మొగులయ్య, ఆనందం, నర్సిములు, అరుణ్, యాదయ్య, రాములు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల హక్కుల శాశ్వత భద్రత కోసం భూ భారతి



**కోరుట్ల రూరల్, జూలై 24 :** ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేడుతున్న భూ భారతి రీసర్వేలో భూముల హక్కులకు శాశ్వత భద్రత లభిస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సంగెం గ్రామంలో సంగమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన భూ భారతి రీసర్వే అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. భూ సర్వేలో రైతులు చురుకుగా పాల్గొన్ని సర్వేబృందానికి సహకారం అందించాలని సూచించారు. ప్రతి రైతుకు భూ భారతి చట్టం ప్రకారం9(1) నోటీసులు జారీ చేసి ముందస్తు సమాచారం అందజేస్తారని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీ, సమయానికి రైతులు తప్పనిసరిగా తమ భూమి వద్ద ఉండాలని సూచించారు. అనంతరం సంగమేశ్వర దేవాలయ సమీపంలో మొక్కలు నాటి వాటి పరిరక్షణకై టీగార్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అదికారి జీవకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ చీటి స్వరూప వెంకటరావులతో పాటు గ్రామస్థులు, రెవ్వేనూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘం అభివృద్ధి, సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలి

**- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపినడా. చందుపట్ల కీర్తి రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా,**
జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండల కేంద్రంలో నిర్వహించిన చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు బాసని ప్రకాష్, ఉపాధ్యక్షులు దిడ్డి రమేష్, కార్యదర్శి వనం దేవరాజ్, కోశాధికారి బాసని నవీన్, డైరెక్టర్ వాల్పదాసు స్వరూప గార్లను శాలువాలతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డా. చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ, చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. నూతన పాలకవర్గం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సహకార సంఘం అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా నిల వాలని ఆకాంక్షించాం ^. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నా యకులు రాయరాకుల మొగిలి, మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు ఉప్పురాజు సంజీవ్, రాజశేఖర్, ఎర్ర రాకేష్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు

హైదరాబాద్ :మోదీపై పోరాడుతుంటే ఇక్కడ చోటాభాయ్‌కు ఎందుకు కోపమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. దిల్లీలో పార్టీలకు అతీతంగా నిరసనలు కొనసాగుతున్నా యని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత కదం తొక్కుతున్నారని వివరించారు. దిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత గళం విప్పుతున్నారని అన్న ఆయన, విద్యార్థుల పోరాటానికి అండగా ఉండేందుకే నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. దిల్లీలో విద్యార్థు లు, యువతపై లాఠీఛార్జ్‌కు నిరసనగా వారి పోరాటానికి సంఘీభావంగా ఇందిరాపార్క్? వద్ద బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం చేప ట్టింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధర్నాలో పాల్గొని విద్యార్థులకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.యువత పోరాటాన్ని మలినం చేయొద్దు : రాజకీయ అజెండాలతో యువత పోరాటాన్ని మలినం చేయవద్దని కేటీఆర్ హితవు పలికారు. దిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులు చూస్తే బాధేస్తుందన్నారు. 'మోదీ, అమిత్‌షా కుర్చీలు అడిగారా అధికారం




కోరారా? రాజీనామా చేసి ప్రభుత్వాన్ని అప్పగించాలని యువత కోరారా అన్యాయం జరిగిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థులకు న్యాయం జరగాలని సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష చేపట్టారన్నారు. జవాబుదారీతనం, విద్యా విధానంలో సంస్కర ణలు చేపట్టాలని కోరుతూ ఆయన నిరసన చేపట్టారని కేటీఆర్ తెలిపారు. నిరసనలను మీడియా చూపకపోయినా జెన్ జీ సోషల్ మీడియా దేశం మొత్తాన్ని కదిలించింద న్నారు.పీఎం మోదీకి భయపడి సీఎం రేవంత్ కొట్లాడటం లేదు : దిల్లీలో ఇంత జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ వెళ్లి దాక్కున్నారని కేటీఆర్ విమర్శించారు. దేశం అంతటా మోదీ, ధర్మేంద్ర ప్రధాన్?లను ప్రశ్నిస్తుంటే రేవంత్ రెడ్డి ఇక్కడ కేసీఆర్?, కేసీఆర్? అని అంటున్నారని ఎద్దేవా చేశారు. పేపర్?లీక్?కు తనకు సంబంధం అని మాట్లాడితే లీగల్?నోటీసులు పంపించినట్లు వివరించారు. రేవంత్ రెడ్డి తన ఆరోపణ రుజువు చేసి ఇదే ఇందిరాపార్క్? వద్ద తనను ఉరితీయవచ్చని కేటీఆర్ సవాల్ విసిరారు. మోదీకి భయపడి రేవంత్ రెడ్డి కొట్లాడటం లేదని ఎద్దేవా తోనే(జెన్? జీ) మోదీ పెట్టుకున్నారు. ఆయన జాగ్రత్త పడాలి. యువత తలచుకుంటే కొద్ది రోజుల క్రితమే నేపాల్?లో ప్రభుత్వం కుప్పకూలింది. శ్రీలంకలో దేశం విడిచి వెళ్లే వరకు ఉరికిచ్చి కొట్టారు. పిల్లలు ఉద్యమం చేస్తుంటే దేశ ద్రోహులు అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఉడుత ఊపులు, ఐటీ, సీబీఐ, ఈడీకి ఈ జనరేషన్ భయపడదు. పొట్టు పొట్టు ఆకలితో ఉన్న జెన్ జీ మెట్టు మెట్టు ఎక్కుతారు. తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా పిల్లలు దిల్లీ వెళ్లి అద్భుత పోరాట పటిమ కనబరుస్తోంది. దిల్లీలో జరిగిన పరిణామాలు చూస్తే ఎవరూ చలించకుండా ఉండరు. సోనమ్ వాంగ్‌చుక్, విద్యార్థులు గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతుంటే ఎందుకు పోలీసుల దాష్టీకం"-కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడుమోదీపై పోరాడుతుంటే చోటాభాయ్?కు ఎందుకు కోపం : తమ పార్టీ అధినేత కేసీఆర్? ఆదేశాల మేరకు మొత్తం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థులకు సంఘీభావంగా వచ్చిందని, ఈ విషయంలో ఎలాంటి రాజకీయం లేదని కేటీఆర్ అన్నారు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే విత్?డ్రా చేయాలన్నారు. మోదీ ప్రభుత్వంపై కొట్లాడేందుకు తాము వస్తుంటే ఇక్కడ చోటాభాయ్?కు ఎందుకు కోపమని కేటీఆర్ ప్రశ్నించారు. యూత్? కాంగ్రెస్ వాళ్లు తన కారుకు అడ్డుపడ్డారన్నారు. దిల్లీలో ధర్నా చేస్తున్న పిల్లల్ని కొడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు నోరుమెదపట్లేదని ప్రశ్నించారు.

# మంజీరా డ్యామ్‌ను ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయాలి

సంగారెడ్డి : జిల్లాలోని మంజీరా డ్యామ్ ( ను 'అమృత్ ధరోహర్' పథకం కింద ఎకో టూరిజం కేంద్రం ( ) గా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ () కేంద్రాన్ని కోరారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి శుక్రవారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మంజీ రా డ్యామ్ ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ, దానికి సంబంధించిన వెట్‌ల్యాండ్‌కు అంతర్జాతీయ రామ్‌సార్ గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంజీరా నదిపై నిర్మించిన మంజీరా డ్యామ్ తెలంగాణలో అత్యంత కీలకమైన జలాశయాల్లో ఒకటని వివరించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాలకు తాగు,సాగునీరు అందించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నదని వెల్లడించారు .మంజీరా డ్యామ్ చుట్టూ ఉన్న ప్రకృతి సౌందర్యం, జీవవైవిధ్యం ఎకో టూరిజం



అభివృద్ధికి విశేష అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. సమీపంలోని మంజీరా వన్యప్రాణుల అభయారణ్యం, అందులోని మొసళ్లు, మంచినీటి తాబేళ్లు, అనేక జలచర జీవులకు నిలయంగా ఉండటంతో పాటు, ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా నిలిచిందని మంత్రి దృష్టికి తెచ్చారు.మంజీరా వెట్‌ల్యాండ్‌లో సుమారు 313 రకాల పక్షులు, వాటిలో 117 రకాల వలస పక్షులు ప్రతి అనువైన ఆవాసాలుగా ఉండటంతో ఈ ప్రాంతం తెలంగాణలో అత్యంత ప్రాధాన్యత జీవవైవిధ్యమైనదిగా గుర్తింపు పొందిందన్నారు.

# ఒక్క విద్యావ్యవస్థ కాదు అన్ని వ్యవస్థల్లో దేశం దిగజారిపోతోంది



హైదరాబాద్ : దేశంలో ఒక్క విద్యా వ్యస్థ కాదు అన్ని వ్యవస్థలు దిగజారిపోయాయని జెన్‌జీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి నిరసనగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపటిన నిరసనకు వేలాది మంది తరలివచ్చారు. విద్యార్థుల ఉద్యమంపై తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీతో ఆవేదనతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు.ఎంతో మంది పిల్లలు, వాళ్ల తల్లిదండ్రులు బాధలో ఉన్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శిం చారు. అలాగే దేశంలో పెట్రోల్ ధరలు, రూపాయి విలువ ఇంకా ఎన్నో వ్యవస్థలు దెబ్బతిన్నాయి. అన్ని మారాలని కోరుకుం టున్నామని తెలిపారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా పూర్తిగా అమ్ముడుపోయిందని స్పష్టంగా కనిపిస్తుంది. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు ఆగస్టులో ఎన్నికలు నిర్వహిస్తున్న సర్కార్


హైదరాబాద్ :తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. ఎంతోకాలం గా ఎదురు చూస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల్ని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు సంబంధించి కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఓ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.. కార్మిక సంఘం ఎన్నికలు ఆగస్టు మూడో వారంలో నిర్వహించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. అన్ని కుదిరితే డిసెంబరు 9న ఆర్టీసీ ఉద్యోగుల విలీనంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. ఈలోపు విలీన ప్రక్రియకు సంబంధించిన కసరత్తు జరిగే అవకాశం ఉందంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ సిబ్బంది సమ్మె సందర్భంగా ఉద్యోగులు ప్రతిపాదించిన డిమాండ్లలో చాలావరకు నెరవేర్చింది. ఇక విలీన ప్రక్రియ మాత్రమే మిగిలి ఉంది.. అలాగే గుర్తింపు కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అందుకే ముందు గుర్తింపు కార్మిక సంఘం




కోసం ఎన్నికలు జరిపి.. అనంతరం ప్రభుత్వంలో విలీనం చేపడతామని ప్రభుత్వం తెలిపింది. దీంతో గుర్తింనె కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం.. నోడల్ అధికారిగా లేబర్ జాయింట్ కమిషనర్ సునీతను నియమించింది. మొత్తానికి ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల వేడి ముందే మొదలైంది.ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలకు రంగం సిద్ధం కావడంతో కార్మిక సంఘాలు రంగంలోకి దిగాయి. ఇప్పటికే డిపోల వారీగా ప్రచారం కూడా ముమ్మరం చేశాయి. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచిన సంఘాన్ని విలీనానికి సంబంధించిన విధివిధానాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తామని ప్రకటించడంతో కార్మిక సంఘాలు ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడుతున్నాయి. డిసెంబరు 9న విలీన ప్రక్రియ తుది ప్రకటన చేసే అంశంపై ఆర్టీసీ యాజమాన్యానికి ప్రభుత్వం నుంచి ఇప్పటికే సంకేతాలు అందినట్లు సమాచారం. మొత్తం మీద తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగుల చిరకాల కోరిక అయిన ప్రభుత్వంలో విలీన ప్రక్రియ కల నెరవేరబోతోంది.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు ఏప్రిల్ నెలలో సమ్మె చేశారు. ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం సహా యాజమాన్యం ముందు 32 డిమాండ్లు పెట్టారు. కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కూడా కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.. దాదాపు అన్ని డిమాండ్లు నెరవేర్చారు.. ఇప్పుడు ఎన్నికలు సహా విలీనపై ఫోకస్ పెట్టారు.

# భాగ్యనగరానికి జీసీసీల క్యూ - వేలల్లో ఉద్యోగాలు కల్పిస్తున్న కార్పొరేట్ దిగ్గజాలు

హైదరాబాద్ :మహానగర పరిధిలోని ఐటీ కారిడార్లలంటే కేవలం పెట్టుబడులు రావడం, రియల్ ఎస్టేట్ విస్తరణ మాత్రమే కాదు. తెలం గాణ యువత భవితవ్యానికి సరికొత్త నిశ్శబ్ద విప్లవం. ప్రపంచ దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ) కోసం హైదరాబాద్‌ను ఆశ్రయిస్తున్నాయి. దీంతో రాష్ట్రానికి ఉపాధి, ఆర్థికాభివృద్ధి, నూతన ఆవిష్కరణలు అనే మూడు ప్రధానమైన ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ఏటా ఉద్యోగాల కోసం హైదరాబాద్‌ను ఎంచుకుంటున్న లక్ష మందికి పైగా యువతకు ఈ విప్లవం ఆశాజనకంగా నిలుస్తోందిఆరు నెలల్లోనే 43 జీసీసీలు : కృత్రిమ మేధ, సంప్రదాయ ఐటీ సేవల రంగం, లేఆఫ్ సమస్యలను ఎదుర్కొంటున్న తరుణంలో ఉద్యోగ సృష్టి కోసం జీసీసీలను ఇంజిన్?గా



మలిచే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రెండున్నర సంవత్సరాల కాలంలో 202 జీసీసీలు హైదరాబాద్‌లో కొలువుదీరాయి. 2024లో 75, 2025లో 84 జీసీసీలు ఏర్పాటుకాగా, ఈ ఏడాది ఆరు నెలల్లనే 43 జీసీసీలను నగరంలో స్థాపించేం దుకు పలు ప్రముఖ కంపెనీలు ముందుకొ చ్చాయి. ఒక్కో జీసీసీ దాదాపు వెయ్యి వరకు ప్రత్యక్షంగా, 3 వేల వరకు పరోక్షంగా ఉపాధి కల్పిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. బెంగళూరుతో పోటీ పడేలా : ప్రస్తుతానికి హైదరాబాద్‌లో జీసీసీల సంఖ్య 450 మార్క్?ను దాటేసింది. ఈ ఏడాదే మరో 100 వరకు తీసుకొచ్చేలా ప్రభుత్వం కార్యాచరణను రూపొందించింది. దేశంలో జీసీసీలకు అతిపెద్ద కేంద్రంగా నిలుస్తున్న బెంగళూరును హైదరాబాద్? ఇప్పటికీ అధిగమించడం లేదు. కానీ, ఇక్కడి నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మౌలిక వసతుల ద్వారా బెంగళూరుకు సమానంగా పోటీ పడేలా, ప్రపంచ జీసీసీ మ్యాప్?పైన హైదరాబాద్?ను బలంగా నిలబెట్టాయి.టెక్నాలజీ రంగానికే అగ్రస్థానం : హైదరాబాద్?లో ఏర్పాటైన జీసీసీల్లో 28 శాతం వాటాతో సాంకేతిక రంగం అగ్ర స్థానంలో నిలుస్తోంది. దీంతో ప్రపంచ డిజిటల్ టాలెంట్?కు కేంద్రంగా భారత్ పురోగతి సాధిస్తోందని తెలపడానికి ఇదే నిదర్శనమని నిపుణులు వేశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే సెమీకండక్టర్, హెల్త్, తయారీ వంటి వ్యూహాత్మక రంగాల్లోనూ పెట్టుబడులు పెరగడం విశేషం. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ టెక్నాలజీపై నైపుణ్యం ఉన్న యువతకు రానున్న రోజుల్లో భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభించే ఆస్కారముందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# బీఆర్ఎస్‌లోనే ఉంటా.. పార్టీ మారడం లేదు



హైదరాబాద్ : తాను బీఆర్ఎస్ పార్టీ మారడం లేదని అవన్నీ ఊహాగానాలేనని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం బోయినపల్లి క్యాంప్ కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల తాను బీఆర్ఎస్‌ను వీడుతున్నానని వస్తున్న పూర్తి అవాస్తమన్నారు. కేటీఆర్ 125 ఏండ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కాగా, ఇటీవల సోషల్ మీడియాలో మల్లారెడ్డి బీజేపీలో చేరుతున్నాడనే ప్రచారానికి చెక్ పెట్టినట్లయింది.

## జనగామలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరి మృతి




జనగామ జిల్లా, జులై 24 : జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బమ్మెర శివారులో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చిన బైక్ ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.
మృతులను నర్సింగపురం తండాకు చెందిన కేతావత్ నరేందర్, బాదావత్ తిరుపతిగా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే ఇద్దరు యువకులు మృతి చెందినట్లుగా స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటన ఎలా జరిగింది? అనే అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఒకేసారి మూడు నెలల బియ్యం

తొర్రూరు(మహబుబాబాద్): ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రప్రభుత్వం మరోమారు నిర్ణయించింది. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన రైస్‌ను లబ్ధిదారులకు ప్రభుత్వం ఒకేసారి ఇవ్వనున్నారు. దీని కోసం జిల్లా పౌరసరఫరా అధికారులు రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా ప్రక్రియను చేపట్టారు. ఆగస్టులో మూడు నెలలకు సంబం ధించిన బియ్యాన్ని రేషన్‌కార్డు దారులకు ఇవ్వనున్నారు.ఒక్కొక్కరికీ 18 కిలోలు.మహబూబాబాద్ జిల్లాలోని 18మండలాల్లో 558 రేషన్ షాపులు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీనెల 5,200 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. దీనికి గాను ప్రతీనెల 1 నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు తెరిచి ఉంటాయి. కానీ, ఆగస్టులో మాత్రం 22 రోజు లు షాపులు తెరిచి ఉంటాయని పౌరసరఫరా అధికారులు తెలిపారు. ఓటీపీ, ఎఫ్ఆర్ఎస్ విధానంలో బియ్యం పంపిణీ జరుగుతుంది. జిల్లాలో




2,78,712 రేషన్ కార్డుల్లో 8,23,423 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి గాను ప్రతీ ఒక్కరికి 6 కిలోల చొప్పున 18 కిలోల బియ్యం అంద జేయనున్నారు.ఈ కేవైసీ పూర్తి చేసుకో వాలి.రేషన్ కార్డుల లబ్ధిదారులందరు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచి స్తున్నారు. జిల్లాలో 6,50,000 మంది లబ్ధి దారులు ఈ కేవైసీ పూర్తి చేసుకున్నారని మిగి లిన 1,67,000 మంది లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోలేదని సుమారు 70 శాతం పూర్తికా వచ్చిందన్నారు. మిగిలిన లబ్ధిదారులం దరు ఈనెల 31 తేదీలోగా ఈ కేవైసీ పూర్తి చేసుకో వాలని అధికారులు తెలుపుతున్నారు. దీని కోసం రేషన్ షాపులు తీసి ఉంచాలని డీలర్లను అధికారులు ఆదేశించారు.మూడు నెలల రేషన్ బియ్యం కోటా ఒకేసారి విడుదల చేస్తుండడంతో తమకు శ్రమ అధికమవుతుందని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాపులు చిన్న ఇండ్లలో ఉండడంతో నిల్వ సామర్థ్యం లేకపోవడం మూడునెలల కోటా పట్టకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని దీంతో పాటు తూకంలో తరుగు వస్తుందని వాపోతున్నారు. గతంలో కూడా రెండుసార్లు ఇచ్చిన రేషన్ కోటాలో తరుగు వచ్చి నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాస్ యంత్రాలు సక్రమంగా పనిచే యకపోవడం సిగ్నల్ అందకపోవడం, వినియోగదారుల వేలిముద్రలు పెట్టడం కష్టమవుతోంది. ఒక్కొక్కరికి 20 నిముషాల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈకేవైసీ తప్పనిసరి..జాటోతు రమేష్, జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి లబ్ధిదారులు తప్పనిసరిగా ఈకేవైసీని రేషన్ షాపుల్లో పూర్తి చేసుకోవాలి. రేషన్‌కార్డులో నమోదైన ప్రతీ కుటుంబ సభ్యుడు తమకు కేటాయించిన షాపుకు వెళ్లి బయోమె ట్రిక్ ద్వారా ఈకేవైసీ చేయించుకోవాలి. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. మూడునెలల రేషన్ పంపిణీపై ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా షాపులకు రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది.

## అమరావతి ఎన్‌జీఓ టవర్స్ నిర్మాణ పనుల్లో మరో ముందడుగు


**అమరావతి, జులై 24:** రాజధాని అమరావతిలో నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (ఎన్‌జీఓ) టవర్స్ నిర్మాణ పనుల విషయంలో మరో ముందడుగు పడింది. నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ టవర్స్ తుది దశ నిర్మాణ పనుల కోసం రూ. 83.99 కోట్ల విలువైన కాంట్రాక్టును ఎల్ అండ్ టీ సంస్థకు అమరావతి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ గ్రీన్‌ఫీల్డ్ సిటీస్ లిమిటెడ్ అందజేసింది. శుక్రవారం రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో ఎల్ అండ్ టీ సంస్థకు ఎల్ఓఏను ఎండీ అభిషేక్ కుమార్ అందజేశారు. టెండర్ ప్రక్రియలో ఎల్ 1 బిడ్డర్‌గా నిలిచిన ఎల్ అండ్ టీకి ఈ పనులను అప్పగించారు. ఈ ఒప్పందం ప్రకారం ఎన్‌జీఓ టవర్స్‌లో మగిలిన తుది దశ పనులను ఈ సంస్థ పూర్తి చేయనుంది. ముఖ్యంగా భవనాల అంతర్గత పనులతోపాటు ఫినిషింగ్ పనులు, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, అంతర్గత మౌలిక వసతులతోపాటు ఇతర అనుబంధ పనుల నిర్మాణం చేపట్టనుంది. మరో వైపు రాజధాని అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్‌తోపాటు వివిధ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఈ నిర్మాణ పనుల వేగం ఊపందుకుంది. ఎన్‌జీఓ టవర్స్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.



## 'ఎర్రచందనం మాఫియా మూలాలకు చెక్ పెట్టాలి

**అమరావతి, జులై 24:**

ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. డ్రోన్‌లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిఘాను పటిష్టం చేయాలని, జీరో-టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని ఆయన వారికి సూచించారు. గత రెండేళ్లలో 506 కేసులు నమోదు చేయగా, 1,239 మందిని అరెస్టు చేశామని, 35.6 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. ఈ అక్రమ రవాణా సిండికేట్ల వెనుక ఉన్న సూత్రధారులు, ఆర్థిక సహాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పవన్? సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి: రాష్ట్రంలో ఎర్రచందనం అక్రమ రవాణాను తుడిచిపెట్టే లక్ష్యంతో అటవీశాఖ పని చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారుల్ని ఆదేశించారు. డ్రోన్




పరిజ్ఞానం, అత్యాధునిక సాంకేతికత వినియోగించుకుంటూ నిఘా పటిష్టం చేయాలని మంగళగిరి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షలో సూచించారు. గడచిన రెండేళ్లలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. గత రెండేళ్లలో ఎర్రచందనం అక్రమ రవాణాపై 506 కేసులు నమోదు చేసి, 1,239 మందిని అరెస్ట్ చేయగా, 372 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే 12 మంది ప్రధాన స్మగ్లర్లపై పీడీ చట్టం కింద చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అక్రమంగా నిల్వ చేసిన ఎర్రచందనాన్ని గుర్తించి, ఆయా రాష్ట్రాల పోలీసు, అటవీ శాఖల సమన్వయంతో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి 35.6 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. 95 శాతం కేసుల్లో నిందితులకు శిక్షలు : గతంలో ఇటువంటి అంతర్రాష్ట్ర ఆపరేషన్లు నిర్వహించలేదని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల్లో గతంలో శిక్ష పడే రేటు 3 శాతం కంటే తక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం 95 శాతం కేసుల్లో నిందితులకు శిక్షలు పడుతున్నాయని పేర్కొన్నారు. అలాగే, సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 12 మంది స్మగ్లర్లపై పీడీ (గూండా) చట్టం కింద చర్యలు తీసుకున్నట్లు కూడా తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే ప్రత్యేకమైన ఎర్రచందనాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ పై కఠినంగా వ్యవహరిస్తామని దేశంలో ఎక్కడ ఎర్రచందనం అక్రమ నిల్వలు ఉన్నా ఆయా రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకుని వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. స్మగ్లింగ్ ముఠాల వెనుక ఉన్న కీలక వ్యక్తులు, ఫైనాన్షియర్స్ పైనా దృష్టి సారించాలన్నారు. న్ని రక్షించేందుకు, స్మగ్లర్లను పట్టుకునేందుకు అత్యాధునిక సాంకేతికత, డ్రోన్ల పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నిఘాను మరింత విస్తృతంగా పెంచాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అన్ని శాఖలు సమష్టిగా పనిచేయాలన్నారు.

## తమ్మినేని డైరెక్షన్‌లోనే ఫోర్జరీ, అక్రమ రిజిస్ట్రేషన్

**అమరావతి, జులై 24:** దస్త్రాల ఫోర్జరీ, అక్రమ రిజిస్ట్రేషన్‌కు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామే వ్యూహకర్త అని పోలీసులు హైకోర్టుకు నివేదించారు. ఈ వ్యవహారంలో ఆయన కుటుంబ సభ్యులదీ కీలక పాత్రని స్పష్టం చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించాల్సి ఉందని, వారికి బెయిల్ ఇవ్వొద్దని వాదనలు వినిపించారు. సీతారాం, ఆయన కుటుంబ సభ్యుల బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం సోమవారం ప్రకటిస్తామని న్యాయమూర్తి తెలిపారు. బతికుండగానే చనిపోయినట్లు నకిలీ పత్రాలు: భూ యజమాని బతికి ఉండగానే మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించడం, కోట్ల రూపాయల విలువైన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారంలో వైఎస్సార్సీపీ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణి, కుమారుడు వెంకట శ్రీరామ్ చిరంజీవి నాగుది కీలక పాత్ర అని పోలీసులు హైకోర్టులో వాదనలు వినిపించారు. తాను బతికుండగానే చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి 4 కోట్ల విలువైన తన స్థలాన్ని తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారంటూ కట్టా జయకిశోర్




ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శ్రీకాకుళం గ్రామీణ పోలీసులు సీతారాం, వాణి, నాగు, తదితరులపై కేసు నమోదు చేశారు. ముందస్తు బెయిల్ కోసం సీతారాం, ఆయన సతీమణి వాణి, కుమారుడు నాగు హైకోర్టులో అత్యవసరంగా పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల తరఫున వాదనలు వినిపించిన పీపీ ఫోర్జరీ చేసిన దస్త్రాలతో భూమి రిజిస్ట్రేషన్ వ్యూహరచన అంతా వీరి సమక్షంలోనే జరిగిందన్నారు. ఈ మేరకు వారి సంస్థలో పనిచేసే ఉద్యోగులే వాంగ్మూలాలు ఇచ్చారన్నారు. బంగారాన్ని తాకట్టు పెట్టి: భూమి కొనుగోలుకు రూ. 72 లక్షలు చెల్లించినట్లు విక్రయ దస్తావేజుల్లో పేర్కొన్నారని తెలిపారు. బంగారాన్ని తాకట్టు పెట్టి రూ. 20 లక్షల రుణం తీసుకున్నారని ఆ సొమ్మును ఇతర అవసరాలకు ఖర్చు చేసినట్లు బ్యాంక్ స్టేట్‌మెంట్లలో స్పష్టంగా ఉందన్నారు. పిటిషనర్లు పరారీలో ఉండటం వల్ల అరెస్ట్ చేయలేకపోయామని వారిని అదుపులోకి తీసుకొని కస్టడీలో విచారించాల్సి ఉందని నివేదించారు. దర్యాప్తు ప్రాథమిక దశలో ఉన్నందున వారికి ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ముందస్తు బెయిలివ్వొద్దు: నిందితుల తరఫున సీనియర్ న్యాయవాది సి. రఘు వాదనలు వినిపిస్తూ ఫోర్జరీ దస్త్రాలతో పిటిషనర్లకు సంబంధం లేదన్నారు. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకున్న రుణంతో భూమి కొన్నారని నివేదించారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరికొందరు అరెస్ట్ అయి ఒక్క రోజులో బెయిలుపై బయటకొచ్చారని పిటిషనర్లు దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. జయకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ 'డెత్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను ఫోర్జరీ చేయడం చిన్న విషయం కాదన్నారు. పిటిషనర్లు రాజకీయ ప్రముఖులు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దారుణమైన నేరానికి పాల్పడ్డారని వాదనలు వినిపించారు. ఇలాంటి వారికి ముందస్తు బెయిలిస్తే సమాజానికి తప్పుడు సంకేతం వెళుతుందని నివేదించారు. నకిలీ పత్రాలతో భూమి రిజిస్ట్రేషన్: నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దిగువ కోర్టులో 2024లో దావా వేసే నాటికి జయకిశోర్‌కు తెలియదని చెప్పారు. తెలిశాక పోలీసులకు ఫిర్యాదు చేశారని శ్రీకాకుళం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ఉన్న స్థలాన్ని నకిలీ సర్టిఫికెట్లతో మరో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఇరువైపుల న్యాయవాదుల వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. సోమవారం నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.

## స్థానిక సమస్యలపై దృష్టి పెట్టండి.. జనసేన నేతలకు మంత్రి మనోహర్ సూచన

**విజయవాడ, జులై 24:**

క్షేత్రస్థాయిలో నాయకత్వం ఏ విధంగా ఉంది.. స్థానికంగా ఉన్న సమస్యలు ఏమిటనేది తెలుసుకోవాలని జనసేన పార్టీ నేతలకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. వాటిని పరిష్కరించ కలిగితే.. రేపటి రోజున స్థానిక సంస్థలలో ధైర్యంగా మన నాయకత్వం వెళ్లగలుగుతుందని అన్నారు. ఆ సమస్యలు బయటికి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో జనసేన పార్టీ కేడర్‌తో మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. 2021లో భారతీయ జనతా పార్టీతో పొత్తులో ఉండి.. విజయవాడ నగరంలో 39 డివిజన్లలో జనసేన పార్టీ పోటీ చేసిందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడం కోసం.. దుష్టశక్తులను ఎదుర్కొని.. వాళ్లు చేసిన అరాచకాలను తట్టుకొని ప్రచారం చేశామని వివరించారు. నాయకత్వం బలోపేతం అవడమే కాకుండా.. పార్టీ సంస్థాగతంగా ఎదగాలని పేర్కొన్నారు. అందుకోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాలు ప్రతీ చోట నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇంత పారదర్శకంగా జరిగే ఈ కార్యక్రమంలో ఈ రోజు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని వారి అభిప్రాయాలను ఫామ్స్‌లో తెలుపుతున్నారని పేర్కొన్నారు. .



## దమ్ముంటే పార్లమెంటులో మాట్లాడండి.. రాహుల్ గాంధీకి పీవీఎన్ మాధవ్ సవాల్

**విశాఖపట్నం, జులై 24:** యువత భవిష్యత్ పరమావధిగా ప్రధాని మోదీ పని చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యలో అనేక సంస్కరణలను ప్రధాని తీసుకువచ్చారని తెలిపారు. ××, ××వీ, గిరిజన విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. దేశంలో మెడికల్ సీట్లు పెంచారన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే.. ఈ ప్రభుత్వంలో లీకులు చాలా తక్కువ జరిగాయని చెప్పుకొచ్చారు. నీట్‌లో లీకులు తెలిసిన వెంటనే చర్యలు తీసుకున్నారని మాధవ్ అన్నారు. నీట్ పేరుతో రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్నారని మండిపడ్డారు. నీట్ సాకు చూపి.. ప్రధాని, సుప్రీంకోర్టుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రకాశ్ రాజ్ సహా కొందరు విద్రోహంగా, దేశ వ్యతిరేక మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేందుకే ఈ విద్యా సంఘాలు ఉన్నాయని విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన పేపర్ లీక్‌పై పార్లమెంట్‌లో మాట్లాడాలని ప్రారంభోత్సవ కార్యక్రమంలో 13 వేల మందితో థింసా నృత్యం, బొబ్బిలి వీణ నాదంతో ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మూడు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తరువాత ఉత్తరాంధ్రలో వెనకబడిన మండలం ఉండకూడదని సీఎం చంద్రబాబు ఆలోచనగా చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్రను మరింత అభివృద్ధి చేసేందుకు.. భోగాపురం విమానాశ్రయం తీసుకొచ్చారని తెలిపారు. అల్లూరి పేరును చిరస్థాయిగా నిలిచిపోవడానికి ఆయన పేరు విమానాశ్రయానికి పెట్టినట్లు చెప్పారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.



## నా భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉంది

**పోలవరం జిల్లా , జులై 24 :** ప్రభుత్వ పాఠశాలల కు పూర్వవైభవం తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు తాను మాట ఇచ్చానని పేర్కొన్నారు. (శుక్రవారం) పోలవరం జిల్లా రంపచోడవరంలో మంత్రి లోకేశ్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హైస్కూలు - జూనియర్ కళాశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. రంపచోడవరం ప్రాంతంలోని గిరిజనుల కష్టాన్ని నమ్ముకుంటున్నారని తెలిపారు. మార్పు మన ఇంటి నుంచే మొదలవ్వాలి.. ప్రేమ, సేవ, త్యాగం ఉన్నచోట దేవుడు ఉంటారని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పిల్లలు గౌరవించాలని సూచించారు. పదోతరగతి, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఫొటోలతో పేపర్ యాడ్ వేశామని ప్రస్తావించారు. విద్యార్థులు బాగా చదవకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తనను మందలిస్తారని అన్నారు. తన భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి



ఉందని సరదాగా వ్యాఖ్యానించారు. మార్పు మన ఇంటి నుంచే మొదలవ్వాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ ద్వారా మూడు వేల పోస్టులు భర్తీ చేస్తాం.. ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉద్ఘాటించారు. ఈ ఏడాది డీఎస్సీ ద్వారా మూడు వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. లక్షా 10 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. దారితప్పిన విద్యావ్యవస్థను తాము గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 200 ప్రభుత్వ పాఠశాలలకు శాశ్వతంగా భవనాలు నిర్మిస్తామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## బళ్లారి-గుంతకల్లు మధ్య రెండు కొత్త రైల్వే లైన్లు - రూ.1,264 కోట్ల ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**అమరావతి, జులై 24:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య రైల్వే అనుసంధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. కర్ణాటకలోని బళ్లారి, ఏపీలోని గుంతకల్లు (అనంతపురం జిల్లా) జంక్షన్ల మధ్య అదనంగా రెండు కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు కేంద్ర మంత్రివర్గం (క్యాబినెట్) ఆమోద ముద్ర వేసినట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అధికారికంగా వెల్లడించారు. కొత్తగా మూడో, నాలుగో లైన్లు : ప్రస్తుతం బళ్లారి - గుంతకల్లు మార్గంలో రైళ్ల రాకపోకల కోసం రెండు లైన్లు అందుబాటులో ఉన్నాయి. అయితే పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ, సరకు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గంలో అదనంగా మూడో, నాలుగో రైల్వే లైన్లను నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ రెండు నగరాల మధ్య



సుమారు 46 కిలోమీటర్ల మేర ఈ కొత్త ట్రాక్‌లను వేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రూ. 1,264 కోట్లను కేంద్ర ప్రభుత్వం వెచ్చించనుంది. వేదవతి నదిపై భారీ వంతెన : ఈ అదనపు రైల్వే లైన్ల నిర్మాణంలో భాగంగా ఒక వంతెనను కూడా నిర్మించనున్నారు. మార్గమధ్యంలో ఉన్న వేదవతి నదిపై ఈ అత్యాధునిక రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయనున్నారు. ఈ లైన్‌లో 52 స్మాల్, 7 మేజర్, ఒక మెగా బ్రిడ్జి నిర్మిస్తామని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. బళ్లారి-గుంతకల్లు లైన్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు అదనపు లైన్ల నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఏటా అదనంగా కోటీ 60 లక్షల టన్నుల సరకు రవాణాకు అవకాశం ఉంటుందన్నారు. ఏర్పాటు చేయనున్నారు. రెండు రాష్ట్రాల మధ్య రైళ్ల రాకపోకలు మరింత వేగవంతం, సులభతరం అవుతాయని ఆయన వివరించారు. అదనంగా 1.60 కోట్ల టన్నుల సరకు రవాణా : బళ్లారి, గుంతకల్లు జంక్షన్లు రైల్వే నెట్‌వర్క్‌లో సరకు రవాణాకు కీలకమైన కేంద్రాలు. ఈ రెండు కొత్త లైన్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రైల్వేశాఖకు, స్థానిక పరిశ్రమలకు ఆర్థికంగా ఎంతో మేలు జరగనుంది. ఈ నూతన మార్గాల ద్వారా ఏటా అదనంగా 1.60 కోట్ల టన్నుల సరకు రవాణా చేసేందుకు అవకాశం కలుగుతుందని రైల్వే మంత్రి స్పష్టం చేశారు.

## మా ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో పెను మార్పులు తెచ్చాం?

**గుంటూరు జిల్లా, జులై 24 :** తమ ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ప్రైవేటు స్కూల్స్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో లక్షమంది విద్యార్థులు చేరారని పేర్కొన్నారు. ఈరోజు (శుక్రవారం) గుంటూరు నగరంలోని ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజీలో మెగా పీటీఎం 4.0 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో ఎదగాలి.. లీప్ యాప్ ద్వారా పిల్లలు పాఠశాలలో ఏం చేస్తున్నారనే అంశాన్ని తల్లిదండ్రులు తమ ఫోన్‌లో చూడవచ్చని పెమ్మసాని సూచించారు. ఏపీలో రూ. 30 వేల కోట్లను బడ్జెట్‌లో విద్య కోసం కేటాయిస్తున్నామని చెప్పుకొచ్చారు. పేదలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉద్ఘాటించారు. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు జీవితంలో ఎదగాలని సూచించారు. 99 శాతం ఉపాధ్యాయుల బదిలీలు మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని ప్రస్తావించారు. 14 వేల ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చాం.. మెగా డీఎస్సీ ద్వారా 14 వేల ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చామని పెమ్మసాని తెలిపారు.



# పార్లమెంట్ వద్ద నాలుగో రోజూ విపక్ష ఎంపీల నిరసన

**ఢిల్లీ,** నీట్ యూజీ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు శుక్రవారం పార్లమెంట్ మకరద్వారం వద్ద వరుసగా నాలుగో రోజు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో విపక్ష ఎంపీలు కేంద్రం, ధరేంద్ర ప్రధాన్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. అలాగే ధరేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని నినాదాలు చేశారు. కాగా, గురువారం పార్లమెంట్ మకరద్వారం వద్ద ఎన్‌డీఏ, ఇండియా కూటమి ఎంపీలు ఒకేసారి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అయితే, విపక్షం ధరేంద్ర ప్రధాన్ రాజీనామాకు పట్టుపట్టగా, నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చను ఉద్దేశపూర్వ కంగా విపక్షాలు అడ్డుకుంటున్నాయని అధికార పక్షం ఆరోపిస్తోంది. విపక్షాల డిమాండ్లు ఇవే : కాంగ్రెస్‌నీట్ పేపర్ లీక్‌పై ఆందోళనల వేళ ప్రతిపక్షాల మూడు ప్రధాన డిమాండ్లను కాంగ్రెస్ వెల్లడించింది. " దేశ యువతకు సంబంధించి మాకు మూడు డిమాండ్లు ఉన్నాయి. వాటిని తప్పక కేంద్రం నెరవేర్చాలి. మొదటిది- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. రెండోది- విద్యార్థులపై హింసకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. మూడోది- ప్రధాని నరేంద్ర మోదీ దేశ యువతకు క్షమాపణ చెప్పాలి." అని ఎక్స్‌లో హస్తం పార్టీ పోస్ట్ పెట్టింది. మరోవైపు,



పేపర్ లీక్ సంక్షోభం గురించి ప్రధాని నరేంద్ర మోదీ సభలో ప్రకటన చేస్తేనే ఆయన మాటలను తాము ప్రామాణికంగా పరిగణి స్తామని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. అర్ధరాత్రి 12 గంటలకు ప్రకటన జారీ చేయడానికి బదులుగా మోదీ సభలోనే మాట్లాడాలని కోరారు. మోదీ హామీ అసత్యమైనది : కేజ్రీవాల్పేపర్ లీక్ చేసిన దోషులను కఠినంగా శిక్షించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. నీట్-2024 పేపర్ లీక్ కేసులో జరిగిన పరిణామాలు ప్రధాని ఇచ్చిన ఆ హామీకి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. నీట్-2024 పేపర్ లీక్ కేసులో ప్రధాన సూత్రధారి అయిన సంజీవ్ ముఖియాకు బెయిల్ లభించిందని పేర్కొన్నారు. అంతేకాకుండా అతనిపై ఎటువంటి ఆధారాలు లభించలేదని సీబీఐ కోర్టుకు తెలిపిందని గుర్తు చేశారు. నీట్ పేపర్ లీక్ చేసింది సంజీవ్ ముఖియా కాకపోతే ఇంకెవరని ప్రశ్నించారు. నిందితులపై ఆధారాలు సమర్పించనప్పుడు ప్రతిపాదిత ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వల్ల ప్రయోజనం ఏముంటుందన్నారు. ప్రధాని ఒక వీడియోను విడుదల చేశారు. అందులో పేపర్ లీక్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేలా సోమవారం పార్లమెంట్‌లో చట్టం తీసుకురానున్నట్లు దేశ ప్రజలకు చెప్పారు. అయితే ప్రధాని ఇచ్చిన ఈ హామీ ఎంత అసత్యమైనదో నిన్ననే రుజువైంది. పేపర్ లీక్ మాఫియాను మీరు ఎందుకు కాపాడాలనుకుంటున్నారు? దేశానికి ఇలాంటి అసత్య హామీలు ఎందుకు ఇస్తున్నారు? దీనివల్ల దేశ యువత ఇబ్బందులు పడుతోంది."- కేజ్రీవాల్, ఆప్ అధినేతఈ రోజు రాత్రి మమ్మల్ని దీప్కేకేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు తమ పార్టీ ఆందోళన కొనసాగుతుందని అభిజీత్ దిప్కే స్పష్టం చేశారు. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహించాలనే ఉద్యమ ప్రధాన డిమాండ్ విషయంలో మాత్రం తమ వైఖరిలో మార్పు లేదని తేల్చి చెప్పారు. కేంద్రంతో జరగబోయే చర్చల విషయంలో పార్టీ వైఖరిని పునరుద్ఘాటించారు. చర్చలు ఏవైనా సరే తటస్థ వేదికపైనే జరగాలని కోరారు. తమకు అందిన సమాచారం ప్రకారం శుక్రవారం రాత్రి సీజేపీ బృంద సభ్యులు అరెస్టయ్యే అవకాశం ఉందన్నారు. తమ అరెస్టు తర్వాత కూడా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన నిరసనకారులకు పిలుపునిచ్చారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. సోనమ్ వాంగ్‌చుక్ తన నిరాహార దీక్షను విరమించడం మాకు చాలా సంతోషాన్ని, ఊరటను కలిగించింది, ఎందుకంటే ఆయన నిరాహార దీక్ష 26 రోజులకు పైగా సాగింది. ఈ దేశానికి ఆయన ప్రాణం ఎంతో విలువైనది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు జంతర్ మంతర్ వదిలి వెళ్లబోం."- అభిజీత్ దీప్కే, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు'దేశ యువతను మోసం చేయలేరు'ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో ప్రభుత్వం ఇస్తున్న హామీలు సరిపోవని సీజేపీ అధికార ప్రతినిధి దీపక్ బలియాన్ తెలిపారు. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే వరకు నిరసనలు నిరాటంకంగా కొనసాగుతాయని వెల్లడించారు. ఈ దేశ యువత మేల్కొన్నారని, వారిని మోసం చేయడం సాధ్యం కాదని అన్నారు. తమ ప్రతినిధి బృందం వేదిక వద్ద కేంద్రంతో చర్చలు జరపనుందని చెప్పారు. నీట్ రద్దు చేయాలని చెన్నైలో నిరసనమరోవైపు, నీట్ వివాదం చెన్నైను కుదిపేసింది. నీట్‌ను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థుల శుక్రవారం చెన్నైలోని బాలన్ ఇల్లం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# మహిళా నిరసనకారిని అసభ్యకరంగా తాకిన పోలీస్.


**ముంబై:** విద్యార్థుల నిరసన సందర్భంగా ఒక మహిళా నిరసనకారిని పోలీస్ అధికారి అసభ్యకరంగా తాకాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. అయితే ఆ అధికారి ప్రవర్తనను పోలీస్ డిపార్ట్‌మెంట్ సమర్థించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. దాదర్ ప్రాంతంలో విద్యార్థుల నిరసన సందర్భంగా సివిల్ డ్రెస్‌లో ఉన్న పోలీస్ అధికారి ఒక మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. ఆమెను అభ్యంతరకర రీతిలో పట్టుకుని లాక్కెల్లాడు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ముంబై కాంగ్రెస్ అధ్యక్షురాలు వర్షా గైక్వాడ్ ఆ పోలీస్ అధికారి ప్రవర్తనను తప్పుపట్టారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎక్స్ పోస్ట్‌లో డిమాండ్ చేశారు. సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు దీనిని ట్యాగ్ చేశారు. మరోవైపు ముంబై పోలీస్ శాఖ ఆ అధికారికి అండగా నిలిచింది. వీడియోలో కనిపించే పోలీస్ అధికారి ఒక పురుష నిరసనకారుడిని పక్కకు లాగుతుండగా, ఆ మహిళ వారి మధ్యలోకి వచ్చిందని ముంబై పోలీసులు తెలిపారు. ఆ సమయంలో ఆ అధికారి వేరే వైపు చూస్తున్నట్లు



పేర్కొన్నారు. సీనియర్ అధికారులు ఆ వీడియోను పరిశీలించారని, ఆ అధికారి ప్రవర్తనలో ఎలాంటి తప్పు లేదని వారు అభిప్రాయపడినట్లు ఎక్స్ పోస్ట్‌లో బదులిచ్చారు. అయితే పోలీస్ అధికారి అనుచిత ప్రవర్తనకు సంబంధించిన పూర్తి వీడియో క్లిప్ వెలుగులోకి వచ్చింది. ఆ మహిళను పట్టుకుని లాగుతున్నప్పుడు ఆయన స్పష్టంగా ఆమె వైపే చూశాడు. అలాగే ఆ మహిళ ముందు భాగంపై ఉంచిన తన చేతిని వెనక్కి తీయకపోగా అలాగే ఉంచాడు. ఈ నేపథ్యంలో ఆ పోలీస్ అధికారి ప్రవర్తనను ముంబై పోలీస్ విభాగం సమర్థించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిర్ణయం తీసుకోనున్న కేంద్రం

**ఢిల్లీ, జులై 24:**నీట్ పేపర్ లీకేజీ అంశంపై సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం శుక్రవారం చర్చలు జరిపింది. ప్రధాన డిమాండ్ అయిన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అంశంపై కేంద్రం శనివారం నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు ఒక రోజు సమయం కోరినట్లు సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఢిల్లీలోని విటల్ పటేల్ హౌజ్‌లో సీజేపీ నేతలు, కేంద్ర మంత్రుల మధ్య శుక్రవారం మధ్యాహ్నం చర్చలు జరిగాయి. సీజేపీ తరపున అధికార ప్రతినిధి సౌరవ్ దాస్, జాతీయ అధికార ప్రతినిధి అశుతోష్ రాంకా చర్చల్లో పాల్గొన్నారు. కేంద్రం తరపున మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ హాజరయ్యారు. వీరి మధ్య దాదాపు రెండు గంటల వరకు చర్చలు సాగాయి. ఈ సందర్భంగా కీలక అంశాలపై చర్చించారు. ఈ చర్చల్లో మూడు ప్రధాన డిమాండ్లను సీజేపీ ప్రతినిధులు కేంద్రం ముందు ఉంచారు. వాటిలో ఒకటి ఇటీవలి ఆందోళనలో పాల్గొన్న ప్రతినిధులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకూడదు. రెండోది నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం అందించడం. ఈ రెండు ప్రధాన డిమాండ్లకు కేంద్రం అంగీకరించిందని చర్చల అనంతరం సీజేపీ ప్రతినిధులు మీడియాకు వెల్లడిచంచారు. అయితే, మరో ప్రధాన డిమాండ్ విషయంలో



కేంద్రం సమయం కోరిందన్నారు. నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ విషయంలో కేంద్రం ఒక రోజు గడువు కోరిందన్నారు. ఈ అంశంపై చర్చించి, శనివారం నిర్ణయం తీసుకుంటామని కేంద్రం చెప్పిందన్నారు. ఈ నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్రం పదవి నుంచి తొలగిస్తుందని భావిస్తున్నట్లు సీజేపీ నేతలు చెప్పారు. ఇదే సమయంలో నీట్ నిర్వహణ, పేపర్ లీకేజీ అరికట్టే అంశంపై ఐదు సూచనలు చేసినట్లు చెప్పారు. మరోవైపు సీజేపీ నేతలతో శనివారం మరో దఫా చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి జేపీ నడ్డా వెల్లడించారు. కేంద్రం తమ పూర్తి డిమాండ్లు నెరవేర్చేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని సీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన భవితవ్యం రేపు తేలనుంది.

# గుజరాత్, అసోంలో వర్ష బీభత్సం 67మందిని రక్షించిన రెస్క్యూ సిబ్బంది

**గుజరాత్:**గుజరాత్‌లో వరద బీభత్సం కొనసాగుతోంది. వల్సాడ్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. వాపి సిటీ రెవెన్యూ అధికారి కాంతిభాయ్ పర్యవేక్షణలో రెస్క్యూ కార్యకలాపాలు చురుకుగా కొనసాగుతున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పడవలు వినియోగిస్తున్నారు. కొన్ని చోట్ల హెలికాప్టర్లను వాడుతున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, స్థానిక విపత్తు స్పందన దళాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. బాధితులకు అవసరమైన ఆహారం, తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలను అందించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా నివారించేందుకు అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. 67 మందిని రక్షించిన రెస్క్యూ సిబ్బందినవసారి జిల్లా సరిఖురాద్ గ్రామంలో వరద నీటిలో చిక్కుకున్న 67 మందిని ఎన్?డీఆర్?ఎఫ్ బృందాలు రక్షించాయి. ఆకస్మిక వరదలతో గ్రామంలో ప్రజలు చిక్కుకుపోయారన్న సమాచారం మేరకు 6వ బెటాలియన్ కు చెందిన ఎన్?డీఆర్ఎఫ్



సిబ్బంది హుటాహుటిన రంగంలోకి దిగి ఈ సహాయక చర్యలు చేపట్టారు. రెస్క్యూ సిబ్బంది కాపాడిన వారిలో 25 మంది మహిళలు, 22 మంది చిన్నారులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నారా అన్న అనుమానంతో ఆ ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గుజరాత్‌లోని సురేంద్రనగర్ జిల్లాలో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. లఖ్తర్ తాలూకాకు చెందిన ఓలాక్ గ్రామాన్ని ఒక్కసారిగా వరద నీరు ముంచెత్తడంతో స్థానికులు జలదిగ్బంధంలో చిక్కుకు పోయారు. విపత్కర పరిస్థితులను గమనించిన జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు అప్రమత్తమై సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా వరదల్లో చిక్కుకున్న 27 మంది గ్రామస్తులను సిబ్బంది కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుత పరిస్థితులపై గుజ రాత్ డిప్యూటీ సీఎం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మరోవైపు అసోంలో వరద బీభత్సం కొనసాగుతోంది. రాజధాని గువాహటిలో భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. హటిగావ్, అనిల్ నగర్, బెల్టోలలో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. పలుచోట్ల మోకాళ్ల లోతు నీరు చేరడంతో అనేక ఇళ్లు, దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలల్లోకి వరద నీరు ప్రవేశించింది. గువాహటిలో చాలా వరకు రోడ్లు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వరదలు కారణంగా ఇప్పటి వరకు 47 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు తెలిపింది. విద్యాసంస్థలన్నింటికీ జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఏఎస్?డీఎంఏ, స్థానిక కామ్రూప్ మెట్రో జిల్లా యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. రాబోయే రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు మార్గదర్శకాలను జారీ చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించేందుకు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రభావిత జిల్లాల్లోని డిప్యూటీ కమిషనర్లు, సీనియర్ అధికారులతో సమావేశం కానున్నట్లు అసోం సీఎం హిమంత బిశ్వశర్మ తెలిపారు. సంభవించాయి. దీని వల్ల పలు ఇళ్లు దెబ్బతిన్నాయి. పంటలు నీట మునిగాయి. ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, ఆకస్మిక వరదలు, కొండచరియల వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు వేయడం ప్రారంభించారు.

# లీకేజీలకు పాల్పడితే ఇక అంతే కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు

**ఢిల్లీ, జులై 24:**పోటీ పరీక్షల్లో వరుస పేపర్ లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధమైంది. పేపర్ లీకేజీలకు పాల్పడే వ్యవస్థీకృ త గ్యాంగ్‌లు, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలుగా 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్, 2024' చట్టానికి సవరణలు చేసేందుకు ఇవాళ్టి కేంద్ర కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. 1. సుదీర్ఘ జైలు శిక్షలు, భారీ జరిమానాలు: ప్రస్తుతం ఉన్న జైలు శిక్షా కాలాన్ని మరింత పెంచడంతో పాటు, ఆర్థిక జరిమానాలను భారీగా పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 2. కలపరిమితితో కూడిన విచారణ : పేపర్ లీకేజీ కేసుల విచారణ ఏళ్ల తరబడి సాగకుండా, ఏడాది లేదా అంతకంటే తక్కువ వ్యవధిలోనే విచారణ



పూర్తిచేసి బాధ్యులకు వేగంగా శిక్ష పడేలా నిబంధనలు తీసురానున్నారు. 3. ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టులు: విచారణను వేగవంతం చేయడానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోదీ ఇప్పటికే ప్రకటించారు. ప్రస్తుతం ఉన్న చట్టం ఏం చెబుతోంది? 2024 జూన్‌లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం.. వ్యక్తిగతంగా అక్రమాలకు పాల్పడితే 3 నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధిస్తారు. అదే గ్యాంగ్‌లు/వ్యవస్థీకృత నెట్‌వర్క్ గా లీకేజీలకు పాల్పడితే 5 నుంచి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించే నిబంధన ఉంది. ఇప్పుడు ఈ శిక్షలను మరింత కఠినతరం చేయనున్నారు. మరొకవైపు, పరీక్షల విధానంలో సంస్కరణలు, నీట్ లీకేజీపై విచారణ డిమాండ్‌తో 26 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ సామాజిక వేత్త సోనమ్ వాంగ్‌చుక్ గురువారం రాత్రి తన దీక్షను విరమించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లు గుర్గావ్‌లోని మేదాంత ఆసుపత్రిలో ఆయనను కలిసి ప్రభుత్వం తరపున హామీ పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఇచ్చే ప్రధాన హామీలు:సభలో విస్తృత చర్చ: ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పేపర్ లీకేజీలు, విద్యా సంస్కరణలపై సమగ్ర చర్చ జరుపుతామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం: నీట్ పేపర్ లీక్ ఆవేదనతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందిం చేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. శాంతియుత నిరసనకారులపై కేసులు నమోదు చేయరు: శాంతియుతంగా ఆందోళన తెలిపిన విద్యార్థులు, యువతపై ఎలాంటి కేసులు పెట్టబోమని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. సభలో విపక్షాల ఆందోళనలు, బయట విద్యార్థుల నిరసనల నడుమ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేయడం ద్వారా విద్యా ర్థుల్లో, తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని ఖ వేగంగా అడుగులు వేస్తోంది.


# రాజ్యసభ ముందుకు 'వందేమాతరం' బిల్లు

**ఢిల్లీ, జులై 24:**జాతీయ గీతం 'జనగణమన..' స్థాయిలో వందేమాతరం గేయానికి చట్టపరమైన రక్షణలు కల్పించే దిశగా కేంద్రం కీలక అడుగు వేసింది. హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేడు రాజ్యసభలో వందేమాతరం బిల్లును ప్రవేశపెట్టారు. వందేమాతరం గేయాన్ని అవమానిస్తే జైలు శిక్ష పడేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. అయితే, ఈ బిల్లుపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభ సోమవారానికి వాయిదా పడింది. వందేమాతరం గేయం ఆలాపనను కావాలని అడ్డుకున్నా, గేయం ఆలాపన జరుగుతున్న సమయంలో ఇబ్బందులు కలిగించినా నేరంగా పరిగణించేలా ప్రివెన్షన్ ఆఫ్ ఇన్‌సల్ట్స్ టూ నేషనల్ ఆనర్ 1971 చట్టానికి కేంద్రం తాజా బిల్లులో మార్పులు ప్రతిపాదించింది. అయితే, విపక్షాలు మాత్రం ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛాహక్కుకు భంగం కలిగించేలా




బిల్లులో నిబంధనలు ఉన్నాయని చెబుతున్నాయి. ఈ బిల్లుపై అభ్యంతరం చెబుతూ సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ జాన్ కేంద్రానికి లేఖ రాశారు. బిల్లును వెనక్కు తీసుకునే అంశాన్ని పరిశీలించాలని హోం మంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేశారుకాశం ఉందని హెచ్చరించారు. బీజేపీ మాత్రం ఈ బిల్లును "వందేమాతరంలో ఒకప్పుడు కొన్ని చరణాలను మాత్రమే ఆలపించేవారని, ఇప్పుడు పూర్తిస్థాయిలో పాడుతున్నారని బీజేపీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సేథ్ అన్నారు.

# ఫ్రాన్స్‌లో వ్యాపిస్తున్న దావానలం.



**పారిస్:** ఫ్రాన్స్‌లో దావానలం వ్యాపిస్తున్నది. క్యాప్ ఫెర్రట్ ద్వీపకల్పంలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. దీంతో అక్కడ ఉన్న వందలాది మందిని బోట్లలో సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. బోర్డియాక్స్‌కు పశ్చిమంగా ఉన్న టూరిస్టు స్పాట్ నుంచి ఇప్పటికే వేల సంఖ్యలో జనాన్ని మరో ప్రాంతానికి తరలించారు. గిరోండే ప్రాంతంలో ఎగిసిపడుతున్న అటవి మంటల్ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది గత కొన్ని రోజుల నుంచి ప్రయత్నిస్తున్నది. సౌమోస్ ప్రాంతంలో మంగళవారం అటవీ మంటలు వ్యాపించాయి. అక్కడ కార్చిచ్చు వల్ల ఇప్పటికే సుమారు 21 వేల ఎకరాల అటవీ దగ్ధమైంది. క్యాప్ ఫెర్రట్ ద్వీపకల్పం నుంచి ఇప్పటికే 4 వేల మందిని తరలించినట్లు ఫ్రెంచ్ మంత్రి లారెంట్ నూనెజ్ తెలిపారు. సుమారు 80 ఇండ్లు దగ్ధం అయ్యాయి. మరో 50 ఇండ్లు ధ్వంసం అయ్యాయి. మరో వైపు స్పెయిన్‌లో జాతీయ ఎమర్జెన్సీ ప్రకటించారు. దేశ రాజధాని మాడ్రిడ్‌కు సమీపం వరకు కూడా మంటలు కనిపిస్తున్నాయి.

# మణిపుర్ హింస కేసులపై సుప్రీంకోర్టు కీలక ప్రతిపాదన

**ఢిల్లీ,**2023లో మణిపుర్‌లో జరిగిన జాతి ఘర్షణలకు సంబంధించిన క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు సుప్రీంకోర్టు కీలక ప్రతిపాదన చేసింది. ఈ కేసుల్లో రోజు వారీ విచారణ నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించింది. అలాగే పెండింగ్‌లో ఉన్న దర్యాప్తులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీబీఐ, రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)ను ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ వీ మోహన్‌తో కూడిన ధర్మాసనం మణిపూర్ హింసకు సంబంధించిన పిటిషన్లను విచారిస్తూ ఈ



ఆదేశాలు జారీ చేసింది. వారంలోగా చార్జ్‌షీట్లు ఇవ్వాలిమణిపుర్ హింసకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా పలువురు బాధితులు, వారి కుటుంబ సభ్యులకు ఇప్పటికీ చార్జ్‌షీట్ల ప్రతులు అందలేదన్న అంశాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. బాధితుల తరఫున ఉచిత న్యాయ సహాయం అందిస్తున్న న్యాయవాదులు సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల కార్యాలయాలను సంప్రదిస్తే, వారంలోగా చార్జ్‌షీట్ల ప్రతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వృందా గ్రోవర్, గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఇద్దరు మృతుల కుటుంబాలకు ఇప్పటికీ చార్జ్‌షీట్లు అందలేదని ధర్మా సనం దృష్టికి తీసుకొచ్చారు. ఒక న్యాయ సహాయ న్యాయవాదికి మాత్రమే ప్రతులు అందాయని, మరికొందరు ఇంకా ఎదురుచూస్తున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర తరఫు న్యాయాధికారి, చార్జ్‌షీట్లు సున్నితమైన క్రిమినల్ పత్రాలని, బాధితులు లేదా వారి న్యాయవాదులకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు. మణిపుర్ ప్రభుత్వానికి కూడా ఆదేశాలుదర్యాప్తు సంస్థలకు మణిపుర్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.